క్లుప్తంగా

దుర్గగుడి నిర్మాణానికి ఆర్థిక సాయం

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ ప్రకాష్‌నగర్‌కాలనీ సమీపంలోని పెద్ద కొండపై చేపడుతున్న దుర్గగుడి నిర్మాణానికి స్థానిక ఎంపీటీసీ–1 సభ్యుడు కమ్మకట్టు శ్రీనివాసరెడ్డి విరాళంగా లక్ష రూపాయలు ప్రకటించారు. ఈ మొత్తాన్ని నిర్మాణ కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ డబ్బులతో గర్భగుడిలో అమ్మవారి విగ్రహం ఏర్పాటు, గుడిపై గోపురం నిర్మాణాని ఖర్చు చేస్తామని కమిటీ సభ్యుడు దాసరి మోహనరావు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీలు ధ్వంసం



ధ్వంసమైన వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీలు

మందస: మేజరు పంచాయతీ మందస పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులంతా కలిసి ప్రజలకు అభినందనలు తెలియజేస్తూ పెద్ద ఫ్లెక్సీలను బస్టాండ్‌లో ఏర్పాటు చేశారు. దీన్ని సహించలేని గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం అర్ధరాత్రి దాటాక చింపేశారు. ఇటువంటి సంఘటనలు మందసలో ఎప్పుడూ జరుగలేదు. దీనిపై పార్టీ నాయకులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆపోటా క్యాలెండర్ ఆవిష్కరణ



కవిటి: క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి ధర్మాన, సంఘ నాయకులు

కవిటి: ఆంధ్రప్రదేశ్ ఒరియా ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను శ్రీకాకుళంలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు సోమవారం ఆవిష్కరించారు. 2012 డీఎస్సీ ఉపాధ్యాయులు తయారు చేసిన ఈ క్యాలెండర్‌ను ప్రారంభించిన కార్యక్రమంలో రాష్ట్ర ఒరియా మైనార్టీ అధ్యక్షుడు సత్యన్నారాయణపాఢి, ఆంధ్రప్రదేశ్ ఒరియా టీచర్స్ అసోసియేషన్ సంఘం నేతలు దుర్గాప్రసాద్‌చౌదరి, బృందావనప్రియా, బాపూజీ, రఘునాధగౌడ పాల్గొన్నారు.

రేపటి నుంచి పింఛన్లు పంపిణీ

పలాస: పలాస మండలంలో బుధవారం నుంచి సామాజిక పింఛన్ల పంపిణీని ప్రారంభిస్తున్నట్టు ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రూ.3 వేలు పింఛన్ అర్హులకు అందజేయడానికి తగిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. గ్రామ వలంటీర్ల ద్వారా చేపట్టనున్న పింఛన్ల పంపిణీకి అందరూ సహకరించాలని కోరారు.

కోటబొమ్మాళిలో నాలుగో తేదీ నుంచి..

కోటబొమ్మాళి: పింఛన్ల పంపిణీపై సోషల్ మీడియాలో వస్తున్న అపోహలను నమ్మవద్దని ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ కోరారు. మండలంలోని 38 పంచాయతీల్లో ఈ నెల నాలుగు నుంచి ఎనిమిదో తేదీ మధ్యలో పెరిగిన మొత్తంతో కలిసి పింఛన్లను వలంటీర్ల ద్వారా పంపిణీ చేస్తామన్నారు. మండలానికి 181 కొత్త పింఛన్లు మంజూరైనట్టు పేర్కొన్నారు.


మొక్కలు నాటివేత



పైలాన్ వద్ద మొక్క నాటుతున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని సోంపేట పెద్ద చర్చి ఫాదర్ అబ్రహం అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గ బీసీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం లొద్దపుట్టి ప్రజా సంకల్పయాత్ర విజయ స్థూపం వద్ద, జాతీయ రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. బీసీ వెల్ఫేర్ రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు మొక్కలను సమకూర్చారు. ఇచ్ఛాపురం మున్సిపల్ కౌన్సిలర్ బచ్చు జగన్, శ్రీకాకుళం బీసీ సంఘం అధ్యక్షుడు చంద్రపతిరాజు, బీసీ లీగల్ సెల్ అధ్యక్షుడు చైదరి, ఉమామహేశ్వరరావు, దక్కత శ్రీరాములు, కొల్ల బాబూరావు, దూగాన రామమూర్తి, బి.సూర్యనాయారాయణ ఉన్నారు.

అయోధ్య రాముని అక్షింతలు ఊరేగింపు



అక్షింతలను ఊరేగిస్తున్న ఎంపీపీ బోర పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: పాత శాసనం గ్రామంలో ఎంపీపీ బోర పుష్ప ఆధ్వర్యంలో ఇంటింటికీ ఆయోధ్య రాముని అక్షింతలను సోమవారం పంపిణీ చేశారు. ముందుగా టి.బరంపు కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మేళతాళాల మధ్య ఊరేగించి ప్రజలకు అక్షింతలు, రాముని ఫొటోలను అందజేశారు. సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఊరూరా 'నూతన' సందడి

నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు మిన్నంటాయి. పల్లె నుంచి పట్టణం వరకూ సందడి నెలకుంది. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. 2024 సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఆదివారం అర్ధరాత్రి నుంచే వయస్సుతో సంబంధం లేకుండా అందరూ రోడ్లపైకి వచ్చి కేరింతలు కొట్టారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వీధులను రంగవల్లికలతో ముంచెత్తారు. యువతీ యువకుల డ్యాన్స్‌లు, డీజే సౌండ్‌లు, బాణసంచా శబ్దాలతో వినువీధులు హోరెత్తాయి. కొత్త సంవత్సరంలో ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. అలాగే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. సోమవారం తెల్లవారుజామునుంచే ప్రజాప్రతినిధులు, అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఉద్యోగులు, రాజకీయ నాయకులు పోటీపడ్డారు. కొత్త సంవత్సరం వేళ కేక్‌లు, మిఠాయిలు, పండ్లు, పూల బొకేలకు గిరాకీ పెరిగింది.



వజ్రపుకొత్తూరు: పూండిలో జెడ్పీ వైస్ చైర్మన్ పాలిన శ్రావణి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు, అధికారులు



సోంపేట: ఎంపీపీ నిమ్మన దాస్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



మందస: మంత్రి సీదిరి అప్పలరాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మందస యువకులు



కవిటి: బల్లిపుట్టుగలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం సమన్వయకర్త సాయిరాజ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కవిటి: కొత్తపుట్టుగలో ఎమ్మెల్సీ నర్తు రామారావుకు శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు



కవిటి: శిలగాంలో ఎంపీపీ కడియాల పద్మ, వైఎస్సార్ సీపీ నాయకుడు ప్రకాష్‌లకు శుభాకాంక్షలు చెబుతున్న ఎంపీడీఓ సూర్యనారాయణ, కార్యాలయ సిబ్బంది



కంచిలి: మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా (లల్లూ)కు శుభాకాంక్షలు చెబుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



కంచిలి: ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు



కంచిలి: జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, కృష్ణారావు దంపతులకు శుభాకాంక్షలు..



నందిగాం: కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వెలుగు సిబ్బంది



టెక్కలి: ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ క్యాంపు కార్యాలయం వద్ద న్యూ ఇయర్ వేడుకలు



టెక్కలి: వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి కార్యాలయం వద్ద న్యూ ఇయర్ కేకు కటింగ్ సంబరాలు



టెక్కలి: కేంద్రమాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు



టెక్కలి: వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజుకు శుభాకాంక్షల వెల్లువ



టెక్కలి: సంతబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డికి విషెస్ తెలియజేస్తున్న నాయకులు



టెక్కలి: పాతనౌపడలో డీసీసీ అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు



ఇచ్ఛాపురం రూరల్: ఎంపీపీ బోర పుష్పకు వైఎస్సార్‌సీపీ నాయకుల శుభాకాంక్షలు



వజ్రపుకొత్తూరు రూరల్:నాయకులకు కేక్ తినిపిస్తున్న ఎంపీపీ నీలవేణి



కాశీబుగ్గలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగవల్లిక



కాశీబుగ్గ: దివ్యాంగుడు కోసం స్టేజిదిగివచ్చి శుభాకాంక్షలు అందుకుంటున్న మంత్రి సీదిరి అప్పలరాజు



కాశీబుగ్గ: మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మహిళా కౌన్సిలర్లు



ఇచ్ఛాపురం: మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

బానిసత్వం విముక్తి కోసమే పోరాటం



ర్యాలీ చేస్తున్న సమతా సైనిక్ దళ్ కార్యకర్తలు

టెక్కలి: బానిసత్వం విముక్తి కోసం చేసిన పోరాటమే భీమాకోరేగావ్ అని సమతా సైనిక్ దళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా రామారావు అన్నారు. స్థానిక అంబేడ్కర్ జంక్షన్‌లో భీమా కోరేగావ్ విజయోత్సవ దివాస్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించి ర్యాలీ చేశారు. 1818 జనవరి ఒకటో తేదీన మహారాష్ట్రంలో సుమారు 500 మంది దళితుల బానిసత్వ సంకెళ్లను తెంచుకోవడానికి పీష్వాలతో చేసిన భీకర పోరాటంలో సాధించిన విజయగాధ ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తి నింపిందని గుర్తు చేశారు. పీష్వాల చేతిలో తీవ్రమైన అణచివేతకు గురైన దళితులు తిరుగుబాటు చేసి విజయం సాధించారని దానికి ప్రతీకగా ఏటా జనవరి ఒకటో తేదీన విజయోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రామారావు తెలిపారు. కార్యక్రమంలో కె.దాలయ్య, పి.ఆదవరావు, పి.నాగేశ్వరరావు, బి.చిన్నారావు, ఎ.మాధవరావు, ఎన్.శివప్రసాద్, పి.రామకృష్ణ, జి.లచ్చయ్య, నాగు, చంద్రశేఖర్, టి.బాలకృష్ణ, సిసింద్రి పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం



సన్మానం పొందిన క్రీడాకారులతో ఎంపీపీ నీలవేణి, పార్టీ నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: పల్లిసారధి గ్రామానికి చెందిన క్రీడాకారులను ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి చేతుల మీదగా సోమవారం ఘనంగా సన్మానించారు. కబడ్డీ, పరుగు పందెం (అండర్ 14–19 విభాగాల్లో) జాతీయ స్థాయి క్రీడలలో రాణించిన సంగారి హర్షిత, తామాడ లిష, పోతనపల్లి దిశ, పోతనపల్లి యమున, బత్తిని ఆకాంక్ష, అర్జి మేఘన, బర్ల సింధుజ, అర్జి భువన, పి.యమునలను సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నీలవేణి, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అవరోధించాలని అకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని కుసుమ, కోచ్ నారాయణ, గ్రామ పెద్దలు, వైఎస్సార్ సీపీ నాయకులు బత్తిని హేమంత్, మన కుటుంబ సంఘ సభ్యులు కె.వెంకటరమణ, ఎ.ఉదయ్‌కుమార్, బి.మోహన్‌రావు, యువతీయువకులు ఉన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి



ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, అధికారులు

వజ్రపుకొత్తూరు: కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ అన్నారు. పూండి–గోవిందపురంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎం నరేంద్రమోదీ 17 సంక్షేమ పథకాలను ప్రజలు అందిస్తున్నారన్నారు. వాటిని పొందేందుకు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు ఆయుస్మాన్ భవ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుంటు ధనరాజు, తమ్మినాన తారకేశ్వరరావు, ఈవోపీఆర్డీ డి.తిరుమలరావు, వివిధ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీవి నయవంచన సభలు

నరసన్నపేట: బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, ఇన్నాళ్లూ పట్టించుకోని టీడీపీ ఇప్పుడు జయహో బీసీ సభలంటూ ప్రజల వద్దకు వచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు మోసపూరితమని పొందర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజాపు అప్పన్న అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీపీ ఆరంగి మురళి, పార్టీ నాయకుడు కేసీహెచ్‌బీ గుప్తతో కలిసి ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండటంతోనే టీడీపీ కొత్తగా బీసీలకు రక్షణ చట్టం, ప్రత్యేక మేనిఫెస్టో కట్టు కథలు అల్లుతుందని విమర్శించారు. ప్రజలు 14 ఏళ్ల అధికారం ఇస్తే బీసీలను పట్టించుకోకుండా.. పెత్తందార్లు అయిన మరికొన్ని కులాలకు అందలం ఎక్కించారన్నారు. బీసీ జయహో నినాదం దొంగనాటకమన్నారు. వైఎస్సార్‌సీపీలో బీసీ కులాలకు సమాన ప్రాతిపదికన గౌరవం కల్పించారన్నారు. 56 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు పెట్టి ఆయా కులాలకు మేలు చేశారన్నారు. జిల్లాలో మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అందరూ వైఎస్సార్‌సీపీతోనే ఉన్నారని స్పష్టం చేశారు.

విద్యార్థినులకు స్వెట్టర్ల వితరణ



స్వెటర్లతో విద్యార్థినులు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళిలోని కేజీబీవీ విద్యార్థినులు 35 మందికి శ్రీకాకుళం నగరానికి చెందిన జూహిత్‌నందన్‌కృష్ణ ట్రస్టు సభ్యులు చలి కోట్లను సోమవారం అందజేశారు. అలాగే గ్రంథాలయానికి పుస్తకాలు, బీరువ సెల్ఫులను సమకూర్చారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ శ్రీలక్ష్మి, కార్యదర్శి మోహిని, గన్నెప్పడు, ప్రిన్సిపాల్ ఎన్.కె.లక్ష్మీప్రశాంతి పాల్గొన్నారు.

బెంతో ఒరియాల ర్యాలీ



ర్యాలీ చేస్తున్న దృశ్యం

కవిటి: తమ సామాజిక వర్గానికి చెందిన వారికి కులధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయకుండా అధికార యంత్రాంగం తాత్సారం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తూ బెంతో ఒరియా కులస్తులు సోమవారం కవిటిలో నిరసన ర్యాలీ చేపట్టారు. పలు మండలాలకు చెందిన మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసేలా నాయకులు, అధికారులు కృషి చేయాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ మున్సిపల్, మండల కమిటీల నియామకం

కంచిలి:

ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని మున్సిపాలిటీ, మండలాలకు వైఎస్సార్‌సీపీ నూతన కమిటీలను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించారు. ఈ మేరకు తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

- ఇచ్ఛాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడుగా బలివాడ ప్రకాశరావు పట్నాయక్, ఉపాధ్యక్షులుగా చిడుపోతు జగన్నాయకులు, నీలాపు ఢిల్లీరావు, జనరల్ సెక్రటరీలుగా సుగ్గు ప్రేమ్‌కుమార్, గుజ్జు తారకేశ్, పల్లంటి మధుమూర్తి, ట్రెజరర్‌గా కట్టా సూర్యప్రకాశ్, సెక్రటరీలుగా బర్ల లక్ష్మణరావు, అనపాన పితంబర్ రెడ్డి, టెంక లోకేష్, చాట్ల లోహిదాస్, పొన్నాల తేజేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా దనపాన మోహనరావు, పరపటి దానయ్య, లెంక జయరాం, శంకర్ బిసాయి, కాళ్ల భైరి, కిరణ్ బెహరా, మట్ట సోనీ, కేశవపట్నం రాజేశ్వరి, దక్కత లక్ష్మీభాయి, గేదెల తాతయ్య, గువ్వాడ ప్రవీణ్, మహమ్మద్ షఫీ, అనపాన దొరబాబు, పత్తి అవినాష్, కంబాల వెంకట రమణ నియమితులయ్యారు.
- ఇచ్ఛాపురం మండల అధ్యక్షుడుగా పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా నీలాపు చంద్రయ్య, ఆశి కృష్ణారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా రంగాల జానకీరాం, చినపాన ఖొగయ్య, పిట్ట హేమలత, ట్రెజరర్‌గా ఆశి పేరయ్య, సెక్రటరీలుగా తిప్పన నాగరాజు, బుడ్డ మేనక, ఉదయ్ బెహరా, పిట్ట విశ్వనాథం, రాంచంద్ర బెహరా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బోరుబద్ర పాపయ్య, లండ ఈశ్వరి, సంతోష్ రాణో, ఉల్ల మహంతి, వలపల పద్మ, దుక్క రుక్మిణి, పెదిని పున్నయ్య, బెంగి నీలాద్రి, దున్న దుర్గాప్రసాద్, రాపాక చంద్రయ్య, నైన తేజా రెడ్డి, పులకల సావిత్రి, జనపాన రామ చంద్రరెడ్డి, కొత్తపల్లి ఈశ్వరమ్మ, సిరాపు లలిత.
- కంచిలి మండల అధ్యక్షుడుగా వజ్జ మృత్యుంజయరావు, ఉపాధ్యక్షులుగా తలగాన తిరుపతిరావు, సంగారు త్రినాథరావు, జనరల్ సెక్రటరీలుగా కిలుగు రాజు, గణప సోమేశ్వరరావు, మారు నీలకంఠేశ్వరరావు, ట్రెజరర్‌గా పూర్ణ చంద్ర దొళాయి, సెక్రటరీలుగా గణప రాజీ, రమేష్ గౌడ్, రుక్నో గొమాంగో, మోహన్ మజ్జి, గుమ్మిడి గోపాలు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఇప్పిలి నీలయ్య, ఖగేష్ గౌడ్, చింతామణి కొన్నాయి, ఖెత్రో దొళాయి, జన్ని పద్మనాభం, పుల్లట వసంతరావు, లండ నందిని, మునకాల పార్వతి, పైల త్రినాథ్ రెడ్డి, కాయ నూకయ్య, ఒబినింటి క్రిష్ణమూర్తి, కాళ్ల ఖగేశ్వరరావు, మడ్డు వెంకటేశ్వరరావు, మల్లన ధర్మారావు.
- కవిటి మండల అధ్యక్షునిగా కడియాల ప్రకాశ్, ఉపాధ్యక్షులుగా శ్యామల సర్వేశ్వరరావు, లండ బాలయ్య, జనరల్ సెక్రటరీలుగా బడ్డాయి మురళి, దువ్వు కృష్ణారెడ్డి, డిల్లి మజ్జి, ట్రెజరర్‌గా యలమంచి ఇందిర, సెక్రటరీలుగా లొట్టి సోమేష్, నర్తు జగన్నాథం, ఉప్పాడ పద్మనాభం, అనసూయ సాహు, త్రిష సాహు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కుమార్ మోహన్‌రెడ్డి, తోట ధర్మరాజు, మామిడి తులసీదాస్, ఏకాంబరం, మొగలిపురి సీతాలు, చుక్క క్రిష్టారావు, దూగాన మోహనరావు, ఉప్పాడ శేషయ్య, దుశ్య కమల, ప్రియ క్రిష్టారావు, సనపల శశికల, పాడియా తులసి, సురేష్ దొళాయి, జన్ని లోకనాథం, ఎర్ర బెన్నులు.
- సోంపేట మండల అధ్యక్షునిగా సిలగాన భాస్కరరావు, ఉపాధ్యక్షులుగా సాహుకారి జాని, గోకర్ల ధర్మారావు, జనరల్ సెక్రటరీలుగా చింత ప్రకాశ్, బతకల సురేష్, వెదుళ్ల జయరాం, ట్రెజరర్‌గా కోట్ని శ్రీనివాసరావు, సెక్రటరీలుగా బైపల్లి రామారావు, మద్దు సిసింద్రీ, దున్న దుర్యోధన, తామాడ పద్మావతి, వజ్జ క్రిష్టారావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సంధి రాజు, చొక్కాల కాశి, పిల్లి హరిశ్చంద్ర రావు, బంగారు పాపారావు, ఉగ్రపల్లి కోదండరావు, వాసెట్టి దామోదర్, ఉత్తరాల క్రిష్ణ, నర్తు తులసయ్య, సూరాడ లలిత, జుత్తు మాధవరావు, పాతిన మాధవరావు, లండ తాతారావు, మద్ది కవి రాజు, తట్ట షణ్ముఖరావు, కొల్లి గోపయ్య నియయితులయ్యారు.

ఘనంగా నమ్మాళ్వార్ పరంపదోత్సవం



తిరువీధి నిర్వహిస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక పాలకొండ రోడ్డులోని కోదండ రామాలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి నమ్మాళ్వార్ పరంపదోత్సవం ఘనంగా జరిగింది. అర్చకులు బంకుపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో నమ్మాళ్వార్‌ను రథంలో ఉంచి గుడిచుట్టూ తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఐదు రోజులుగా నాలాయన దివ్యప్రబంధంలో 1110 పాశురాలను, తిరువాయి మజీ చదివి ముగింపు ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.